
# విజయం
అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు : 08

శనివారం /జూన్ 17 / 2023

https://vijayamdaily.com

## ఖమ్మం అభివృద్ధికి ఎనలేని కీర్తి

ఖమ్మం, జూన్ 16 (విజయం న్యూస్):

రాష్ట్ర అవతరణ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవం కార్యక్రమాన్ని ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని, చేపట్టిన అభివృద్ధి గురించి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గడిచిన ఎనిమిదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం అభివృద్ధికి కోట్లాది రూపాయలు విడుదల చేసిందన్నారు. 75 ఏళ్లలో జరగని అభివృద్ధి కేవలం ఏడేళ్లలోనే సాధ్యమైందన్నారు. ఖమ్మం ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాడు ఖమ్మం నగరం అత్యంత దారుణమైన దుస్థితిలో సరైన రోడ్లు లేక, త్రాగునీరు రాక, ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు, ఇరుకైన దారులు, రోడ్ల మీద చెత్త చెదారంతో దుర్గంధభరితంగా ఉండేదన్నారు.

# నాడు దుర్వాసన..
# నేడు సువాసన..!



- 75 ఏళ్లలో లేని అభివృద్ధికి 7ఏళ్లలో చేసి చూపించాం
- ఖమ్మం రోల్ మోడల్‌గా మార్చేశాం
- రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- ఘనంగా పట్టణ ప్రగతి దినోత్సవం

# ఖమ్మం నగరం రాష్ట్రానికే ఆదర్శం

## 75 ఏళ్లలో జరగని అభివృద్ధి ఏడేళ్లలో జరిగింది

- నాడు కనీస సౌకర్యాలు కరువు.. ఖమ్మం నేడు కార్పొరేషన్లకు రోల్ మోడల్
- కేసీఆర్, కేటీఆర్ సహకారంతోనే ఇంతటి అభివృద్ధి సాధ్యం అయింది
- ఐదు డివిజన్‌లలో రూ.10.23 కోట్లతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్‌లు ప్రారంభం
- త్రీ టౌన్ ప్రజల దాహార్తిని తీర్చే 23 లక్షల సామర్థ్యం గల ట్యాంక్ బహుబలి..
- రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో భాగంగా పట్టణ ప్రగతి దినోత్సవం కార్యక్రమంలో 5 ఓవర్ హెడ్ ట్యాంక్స్ ప్రారంభించిన మంత్రి పువ్వాడ



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఖమ్మం నగరంలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి యావత్ రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని పట్టణ ప్రగతి దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలో త్రాగునీటి శాశ్వత పరిష్కారంలో భాగంగా రూ.10.23 కోట్లతో నిర్మించిన 5 డివిజన్లలో నూతనంగా నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్‌లను మంత్రి పువ్వాడ ప్రారంభించారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 20వ డివిజన్ రామ చంద్రయ్య నగర్‌లో

➤ వివరాలు 05లో..



## కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో
# అబ్బురపర్చే అభివృద్ధి..!

### అభివృద్ధిలో దూసుకుపోతున్న పట్టణాలు, నగరాలు

- రాబోయే కాలంలో కేసీఆర్‌కు అండగా ఉండాలి
- 10 కి 10 సీట్లు గెలిచి, కేసీఆర్‌కు బహుమతిగా ఇద్దాం
- మధిర పట్టణ ప్రగతి కార్యక్రమంలో బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు

మధిర, జూన్ 16(విజయం న్యూస్):

సీఎం కేసీఆర్ దార్శనికత, యువ నాయకుడు, మంత్రి కేటీఆర్ దిశ నిర్దేశకత్వం, నాయకత్వంలో తెలంగాణాలో 9 ఏళ్లలో ప్రపంచాన్ని అబ్బురపరిచే రీతిలో బ్రహ్మాండమైన అభివృద్ధి జరిగిందని బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

➤ వివరాలు 05లో..

# నాడు దుర్వాసన..నేడు సువాసన



**మొదటి పేజీ తరువాయి..**

ముఖ్యంగా ఖమ్మం త్రీ టౌన్ లో త్రాగునీటికి తీవ్ర ఎద్దడి ఉండేదని దానిని నేడు శాశ్వతంగా పరిష్కరించగలిగామని గుట్టల బజార్ లో రూ. 3.48 కోట్లతో నిర్మించిన 23 లక్షల లీటర్ల సామర్థ్యం గల బాహుబలి ట్యాంక్ తో మొత్తం గృహాలను నల్లా కనెక్షన్లు ఇచ్చి త్రాగునీరు అందిస్తున్నామని అన్నారు. సొంత ఇంటిని శుభ్రం చేసుకున్న మాదిరిగా ఒక్కొక్కటిగా సమస్యలను అధిగమిస్తు, అభివృద్ధి చేసుకుంటూ నేడు ఖమ్మం రాష్ట్రానికే ఆదర్శంగా నిలువటం గర్వంగా ఉందన్నారు. నేడు రాష్ట్రంలో ఖమ్మం ఒక రోల్ మోడల్‌గా నిలిపామని ఆయన తెలిపారు. ఖమ్మం అభివృద్ధిలో భాగస్వాములు అయి తనవంతు కర్తవ్యంగా ఖమ్మంను టైర్ సిటీస్ వరుసలో నిలుపలని దృఢంగా సంకల్పించుకున్నానని అది నేడు ఆచరణలో చేసి చూపించగలిగామని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో, పురపాలక మంత్రి కేటీఆర్ సహకారంతో నేడు ఖమ్మం రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్లకు ఆదర్శంగా నిలువడం మనకు గర్వకారమన్నారు. ఖమ్మం నగరంలో ఒకప్పుడు వాటర్ ట్యాంకులు గల గల అంటూ తిరుగుతానే ఉండేవని ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ఖమ్మం నగరం చిన్న చిన్న రోడ్లతో ట్రాఫిక్ సమస్యలతో ఉండేదని, ఇపుడు ఎక్కడ అయిన ఏ రోడ్లు చూసినా విశాలంగా ఉన్నాయని అన్నారు. రోడ్లు విస్తరించాం, ఖమ్మంలో సరైన స్మశాన వాటిక ఒక్కటి కూడా ఉండేది కాదని, కానీ ఇప్పుడు బల్లేపల్లి, ప్రకాశ్ నగర్, అల్లిపురం, కాల్వొడ్డునగరం నాలుగు దిక్కుల నాలుగు వైకుంఠధామాలు అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఖమ్మం ప్రజలకు, చిన్న పిల్లలకు ఆహ్లాదం కోసం ప్రతి డివిజన్ లో పార్కులు, అందులో ఓపెన్ జిమ్‌లు, పబ్లిక్ టాయిలెట్స్, త్రాగునీరు ఇలా అనేక వసతులు అందుబాటులోకి తీసుకొచ్చామని, తెలంగాణ ప్రభుత్వం ఖమ్మం ప్రజా అవసరాల కోసం, అభివృద్ధి కోసం దాదాపు 2 వేల కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేసిందన్నారు. నగరంలో పబ్లిక్ టాయిలెట్స్, వెజ్ అండ్ నాన్-వెజ్ మార్కెట్ లు, అన్ని ప్రాంతాలలో రైతు బజార్ లు, వాక్ వే లు, సెంట్రల్ లైటింగ్ లు, వైకుంఠధామాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, ఫుట్ పాత్ లు, మిషన్ భగీరథ ద్వారా త్రాగు నీరు కోసం నూతన ఓవర్ హెడ్ ట్యాంక్ లు, అన్ని కూడళ్ల సుందరీకరణ, ఇలా అనేక అభివృద్ధి పనులు చేసుకుని ప్రజలకు మెరుగైన వసతులు, సౌకర్యాలు అందిస్తున్నామని అన్నారు. మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందిస్తూ, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నట్లు ఆయన తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో ఎక్కడైనా చిన్న సమస్యలు తలెత్తినా తక్షణమే స్పందించి పరిష్కరించుకుంటున్నామని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, సఫాయి కర్మచారుల్ని ముందుపెట్టి, పట్టణ ప్రగతి దినోత్సవం చేపడుతున్నట్లు తెలిపారు. కోవిడ్ మహమ్మారి కాలంలో ప్రాణాలకు తెగించి, ఏమాత్రం భయపడక, పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారన్నారు. మునిసిపల్ కార్యాలయంలో సఫాయి అన్న.. సలాం అన్న.. సఫాయి అమ్మ.. సలాం అన్న.. స్లోగన్ తో విగ్రహాలు ఏర్పాటుచేసినట్లు, సఫాయి కార్మికుల సేవల గుర్తింపుకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గత 5-6సంవత్సరాల్లో సఫాయి కార్మికుల వేతనాలు రెట్టింపు అయినట్లు ఆయన అన్నారు. నగరంలో 40 కోట్లతో లకారం ట్యా%శీ%క్ బండ్ అభివృద్ధి, రూ. 100 కోట్లతో గోళ్లపాడు ఛానల్ సుందరీకరణ పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ మునిసిపల్ వినూత్న మౌళిక సదుపాయాల కల్పన విభాగంలో రాష్ట్రంలో ఉత్తమ నగరంగా ఎంపిక కాబడి, శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ అవార్డు పొందనున్నదని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేసి, పిపిఈ కిట్లు పంపిణీ చేశారు. విశిష్ట సేవలు అందించిన మునిసిపల్ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. మునిసిపల్ కార్పొరేషన్ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి, మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సఫాయి అన్న సలాం అన్న.. సఫాయి అమ్మ సలాం అమ్మ.. స్లోగన్, విగ్రహాలను ఆవిష్కరించారు. క్రొత్త పారిశుద్ధ్య వాహనాలు,





ఫాగింగ్ యంత్రాలను ప్రారంభించారు. కార్యాలయంలో ఏర్పాటుచేసిన స్టేట్ ఛాంబర్, గెస్ట్ రూంలు, రిక్రియేషన్ రూంలకు ప్రారంభోత్సవం చేశారు. జాతీయ పతాకావిష్కరణ గావించారు. అంతకుముందు మంత్రి, కలెక్టర్ తో కలిసి అవతరణ ఉత్సవాల వేడుకల్లో భాగంగా ఎస్ఆర్ బిజిఎన్ఆర్ కళాశాల మైదానం నుండి నూతన మున్సిపల్ కార్యాలయం వరకు మున్సిపల్ సిబ్బంది చే భారీ సంఖ్యలో చేపట్టిన వాహనాల ర్యాలీ ప్రదర్శనను జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్లు రాధిక గుప్తా, మయాంక్ సింగ్, కార్పొరేటర్లు, సుడా డైరెక్టర్లు, మునిసిపల్ అసిస్టెంట్ కమీషనర్ మల్లీశ్వరి, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, డిఇ రంగారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు ట్రాక్టర్ దగ్ధం



**ఏన్కూరు జూన్ 16 (విజయం న్యూస్)**

ఏన్కూరు మండలం కొనయపాలెం సమీపంలో శుక్రవారం ప్రధాన రోడ్డుపై ప్రమాదవశాత్తు ట్రాక్టర్ దగ్ధమైన సంఘటన ఇది. వివరాల్లోకి వెళితే కొనిజర్ల మండలం ఉప్పలచెలక నుండి శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఏన్కూరు వస్తున్నది. కొనయపాలెం సమీపంలోకి రాగా నే ఒక్కసారిగా ఇంజన్లో నుంచి మంటలు చెలరేగాయి. దీంతో భయపడిన డ్రైవర్ నరేష్ తో పాటు మరో వ్యక్తి కిందకి దూకారు. ట్రాక్టర్ ముందు భాగం పూర్తిగా దగ్ధమైంది. అయితే మంటలు చెలరేగుతుండటంతో పైనే విద్యుత్ తీగల గమనించిన గ్రామస్తులు పెను ప్రమాదం జరగకముందే సమాచారాన్ని విద్యుత్ అధికారులకు తెలియపరిచారు. వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.. బగ్గు మంటున్న ఎండల దాటికి ఇంజన్లో మంటలు వచ్చినట్లు భావిస్తున్నారు. సంఘటన స్థలాన్ని ఎస్సై బాదావత్ రవి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.



# కార్పొరేటర్ అలియాను పరామర్శించిన మంత్రి పువ్వాడ

**(ఖమ్మం-విజయం న్యూస్)**

ఇటీవలే కాలుకు స్వల్ప గాయమై పీఎస్ఎస్వీ ప్రసాద్ ఆసుపత్రిలో శాస్త్ర చికిత్స చేయించుకుని కోలుకుంటున్న 38వ డివిజన్ కార్పొరేటర్ అలియా షౌకత్ అలీని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కలిసి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో కార్పొరేటర్ కమర్తపు మురళి, పలేపు విజయ తదితరులు ఉన్నారు.

# పలు కుటుంబాలకు ఎంపీ నామ పరామర్శ-ఓదార్పు

**మధిర, వైరా నియోజకర్గాలో ముమ్మర పర్యటన**

**(వైరా, మధిర-విజయం న్యూస్)**

వైరా మండలం విప్పల మడక గ్రామానికి చెందిన పారుపల్లి రాజేష్, సుజాత, ఆశ్రీత్ చౌదరి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో అశువులు బాశారు. శుక్రవారం సాయంత్రం ఎంపీ నామ నాగేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే రాములు నాయక్ తో కలసి వారింటికి వెళ్లి మృతుల చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, నివాలర్పించి, సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపారు.ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. పూసలపాడులో బొల్లినేని వెంకటేశ్వరరావు, రామారావు, సుధాకర్ మాతృమూర్తి బొల్లినేని హైడమ్మ ఇటీవల మృతి చెందారు. శుక్రవారం సాయంత్రం ఎంపీ నామ వారింటికి వెళ్లి , హైడమ్మ చిత్ర పటానికి ఎమ్మెల్యే తో కలసి పూల మాల వేసి,నివాలర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రాములు నాయక్, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ



చైర్మన్ బీడీకే రత్నం, పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, వైరా పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, నాయకులు శ్రీయుతులు కట్టా కృష్ణార్జునరావు, రవీందర్ రెడ్డి, వెంకట్రామి రెడ్డి, సంజీవరావు, లాల్ మహ్మద్, కర్నాటి హన్మంతరావు, కౌన్సిలర్





నందిని, ఏగునూరు శ్రీను, మట్టూరి నాగేశ్వరరావు, గాలి శ్రీను తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా మధిరలో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. వివరాలిలా ఉన్నాయి. మధిర టౌన్ లోని రెడ్డి గార్డెన్స్ లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జరిగిన పట్టణ ప్రగతి దినోత్సవంలో ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొని, మాట్లాడారు. పట్టణ ప్రగతి పథకంలో భాగంగా మధిర, జిల్లా, రాష్ట్రంలో పెద్ద ఎత్తున జరిగిన అభివృద్ధి ఫలాలు గురించి, క్షుణ్ణంగా వివరించి, చైతన్య పర్చారు. కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న స్థానిక , జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**నూతన వధూవరులకు నామ దీవెనలు..!**

మధిర టౌన్ : బాలికల ఉన్నత పాఠశాల రోడ్ లోని వాసిరెడ్డి ఉపేంద్ర గారి కుమారుడి పెళ్లి ఇటీవల జరిగింది. వారింటికీ వెళ్లి నూతన వధువరులు సాయి నిఖిల్ - భవ్యలను ఆశీర్వదించారు. బాలికల ఉన్నత పాఠశాల రోడ్ ప్రాంతానికి చెందిన కోల గోపాలరావు కుమారుడి వివాహం ఇటీవల జరిగింది.వారింటికి వెళ్లి నూతన వధువరులు కృష్ణ నాథ్ - గాయత్రిలను ఆశీర్వదించారు. మధిర టౌన్ : వినాయకుని గుడి సమీపంలో నివశిస్తున్న కోన జగదీష్ కుమార్తె పెళ్లి ఇటీవల జరిగింది. వారింటికి వెళ్లి నూతన వధువరులు సత్యశ్రీ - ప్రవీణ్ లను అక్షింతలు వేసి, దీవించారు.

**పరామర్శ**

వైరా రోడ్ వై.ఎస్.ఆర్ సర్కిల్ ఏరియాకు చెందిన ఆర్య వైశ్య ప్రముఖులు కొణతం రాంచంద్రరావు ఇటీవల చనిపోవడంతో వారి ఇంటికి వెళ్లి, ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి, నివాలర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపి, భరోసా కల్పించారు. ఈ కార్యక్రమాల్లో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, నాయకులు బొమ్మెర రామ్మూర్తి, మధిర నాయకులు కనుమూరి వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, మొండితోక జయాకర్, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, తాళ్లూరి హరీష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

- కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన పువ్వాళ్ల దుర్గాప్రసాద్
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి ఆధ్వర్యంలో చేరికలు

**(వైరా-విజయం న్యూస్)**



వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఖమ్మం జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు,వైరా నియోజకవర్గ పిసిసి సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టలోకి జాయిన్ అయిన కొండకుడెం గ్రామ నాయకులు ఏమ్ఎల్ పార్టీ నుంచి ఆళ్ళ వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ నుంచి పగడవరపు పుల్లారావు గార్ల తో పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ లో చేరినారు. వైరా మండలం కొండకుడెం గ్రామ నాయకులు పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ పట్ల కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏవిధముగా సంక్షేమ పథకాలు ఇస్తుందో ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని పరిపాలన సాగిస్తోంది అని మా గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమైంది అని నమ్మి ఈ రోజు పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ లో కి వచ్చినమని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ ఎల్ డీఎం కో-ఆర్డినేటర్ మద్దినేని రమేష్,వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు,రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, పాలేటి నరసింహారావు, పోదిల హరినాథ్,వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, దొంతుబోయిన వీరభద్రం, కస్తాల గోపాలరావు, దారెల్లి దానియేలు,తోటపల్లి కృష్ణా,మోదుగు వెంకటేశ్వర్లు, బడుగుల గంగరాజు,వాడపల్లి నరసింహరావు, పఠాన్ అయుబ్ ఖాన్,షేక్ అఫ్జల్, పువ్వాళ్ళ రాము,బొర్రా గోవిందారావు, వెంపటి రంగా,గొల్లపూడి కృష్ణారావు, బోళ్ళ గంగారావు, అది ఆనందరావు, దొంతుబోయిన శ్రీను,తోటకూర గోపి,శంకర్ నాయక్,మద్ది వీరారెడ్డి,పాలకుర్తి నాగేశ్వర రావు,కొమరనేని కిరణ్,క్రిను, కాకాటి ఏసు మామిళ్ళపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు

**ఏన్కూరు. జూన్ 16(విజయం న్యూస్)**

అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ ఎండి ముజాహిద్ హెచ్చరించారు. ఏసీబీ దాడుల్లో సస్పెండ్ అయిన స్థానంలో కొత్తగా నియమితులైన తహసిల్దార్ దిద్దుబాటు చర్యలు చేపట్టారు. ముందుగా సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని, కార్యాలయానికి వచ్చే వారి పట్ల దురుసుగా ప్రవర్తించరాదని సిబ్బందిని కఠినంగా ఆదేశించారు. మీసేవ కేంద్రాలు, రేషన్ డీలర్ల తో సమావేశం ఏర్పాటు చేశారు. నిబంధనల ప్రకారం 15 రోజులపాటు రేషన్ బియ్యం అమ్మకాలు జరపాలని అన్నారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టిస్తే డీలర్ షిప్ ను రద్దు చేస్తానని హెచ్చరించారు. మీసేవ కేంద్రాల వారు కులము, ఆదాయం, పట్టాదార్ పాస్ పుస్తకాల కోసం ఆన్లైన్ చేసినందుకు అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తప్పవన్నారు. ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదు అందిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం నడుచుకోవాలని అన్నారు. బాధితులు తమకు జరిగే అన్యాయాలను నేరుగా లిఖితపూర్వకంగా సమర్పించాలని కోరారు.

# బీసిలపై కేసీఆర్‌ది సవతితల్లి ప్రేమ

- మాజీమంత్రి సంభాని ఫైర్
- కుల వృత్తులకు రుణసాయంలో భారీమోసం
- కాంగ్రెస్ బిసి డిక్లరేషన్ తో కేసీఆర్ కి వణుకు మొదలైంది
- గతంలో వచ్చిన అప్లికేషన్ల రద్దులో ఆంతర్యం ఏమిటో తెలపాలి
- ఇది బిసిల పై ప్రేమనా ? లేక ఎన్నికల స్టంటా..?

**(ఖమ్మం-విజయం న్యూస్)**



గతంలో దళితులకు ముఖ్యమంత్రి పదవి, 3ఎకరాల భూమి, దళితబంధు, ముస్లింలకు రిజర్వేషన్ల హామీ, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనలో మొండిచేయి లాంటి మోసపూరిత హామీల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మరొకసారి బీసీలను మోసపూరిత మాటలతో అవమానపరిచే విధంగా కేసీఆర్ వ్యవహరించటం దురదృష్టకరం. రాష్ట్రంలో 135 బీసీ కులాలు ఉండగా కేవలం14 కులాల వారికి మాత్రమే లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించడం ఎంత వరకు సమంజసం ? మిగతా 121 కులాలవారికి అవకాశం లేకపోవడం ఆందోళకరమైన విషయమని మాజీమంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ మాట్లాడుతూ... గతంలో కూడా 3.5 లక్షలమంది ఆర్థికసహాయం కోసం దరఖాస్తు చేసుకోగా వారికి మొండిచేయి చూపి చేతులు దులుపుకోవడం జరిగినది. మరలా బీసీ కులాలవారు ఆర్థికసహాయం కోసం 9 లక్షల దరఖాస్తులు చేసుకుంటే ప్రభుత్వం ఎటువంటి ఆర్థిక సహాయము అందించకపోగా ఇప్పుడు రాబోవు ఎన్నికలలో ఓట్లుకోసం బీసీలను మోసం చేయడం కోసం లక్ష రూపాయల ఆర్థికమంత్రాన్ని తెరమీదకు తీసుకువచ్చారు. ఇది మరోసారి బీసీలను మోసంచేయడం కోసం కేసీఆర్ వేసిన ఎన్నికల ఎత్తుగడని తెలుపుతూ నిజంగా బీసీకులాల మీద అంత ప్రేమఉంటే ప్రకటించిన లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ఒకే విడతలో 135 కులాల్లో ప్రతి కుటుంబానికి పూర్తిగా ఆర్థిక సహాయాన్ని అందించి మీయొక్క చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఏదో ఒక విధంగా ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని వారిని మోసంచేయడం మీకు ఆనవాయితీగా మారిందని ఈసారి ప్రజలముందు నీ ఆటలు సాగవని హెచ్చరిస్తున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీల కోసం ప్రత్యేక బీసీ డిక్లరేషన్ రూపొందించి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలియజేశారు.



# ఉపాధి హామీ కూలీల పక్షపాతి సీఎం కేసీఆర్

**ఉపాధిహామీ కూలీలకు స్టీల్ వాటర్ బాటిల్, మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేసిన సండ్ర**

(సత్తుపల్లి-విజయం న్యూస్)

ఉపాధి హామీ కూలీల పక్షపాతి సీఎం కేసీఆర్ అని, ఆయన ఉపాధి హామీ కూలీల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తెలిపారు. శుక్రవారం పెనుబల్లి మండలం, లంకపల్లి, శ్రీనివాసపురం, గురవాయిగూడెం, కొండ్రుపాడు, పెనుబల్లి గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలను సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య స్వయంగా వెళ్లి కలుసుకొని వారికి స్టెయిన్లెస్ స్టీల్ వాటర్ బాటిల్ లను, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం కూలీల పక్షపాతిగా కార్మికుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ప్రతి ఏడాది ఉపాధి హామీ కూలీలను కలుసుకునే కార్యక్రమంలో భాగంగా నేడు పెనుబల్లి మండలంలోని లంకపల్లి, గురవాయిగూడెం, శ్రీనివాసపురం, కోండ్రుపాడు, పెనుబల్లి గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలను స్వయంగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య వెళ్లి కలుసుకొని వారు రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి సంయుక్తంగా ఏర్పాటు చేసిన స్టెయిన్లెస్ స్టీల్ వాటర్ బాటిల్ లను, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఉపాధి హామీ కూలీలకు వేడినీరు, చల్లటి నీరు సమస్థితిలో ఉంచగల, కూలీలకు ఎంతగానో ఉపయోగపడే స్టెన్లెస్ స్టీల్ బాటిల్స్ ను, వేసవి కాలం దృష్ట్యా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నట్లు, నియోజకవర్గ వ్యాప్తంగా పంపిణి కార్యక్రమాన్ని చేపట్టగా, నేడు పెనుబల్లి మండలంలో గ్రామాల్లో ఆయా గ్రామ నాయకులు పంపిణి చేస్తున్నట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గారు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంపై కేంద్ర వైఖరిని, రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న స్పష్టతని కూలీలకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినప్పటికీ, పెద్దగా పట్టించుకోనప్పటికీ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని ఆలోచిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కూలీల సంక్షేమం కోరకు పనిచేస్తుందన్నారు.



# రోడ్డుపై చెత్త ఏంటి..? మంత్రి పువ్వాడ ఆగ్రహం..

**చెత్త ఎందుకు ఉంది..తక్షణమే చర్యలు తీసుకోవాలి**

**ఖమ్మం నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచాలని సూచన**

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

వేల కోట్ల రూపాయలతో ఒక పక్క ఖమ్మం నగరాన్ని అభివృద్ధి, సుందరీకరణ చేస్తుంటే మీరు ఓ పక్కు రోడ్లను చెత్త మయంగా మార్చడం ఏంటని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లను విస్తరించి ప్రజా రవాణాను మెరుగు చేస్తుంటే ఇలా రోడ్లపై చెత్త కుప్పలు పేర్చి మీ వ్యాపారం చేసుకుని వెళ్లిపోతే దీనికి బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. ఖమ్మం నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా మార్చామని ఆ సంస్కృతికి మనం కలిసి కట్టుగా కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మున్సిపల్ కార్మికులు ప్రతి రోజూ రోడ్లను ఎంతి కష్టించి శుభ్రం చేస్తున్నారని, మీరు ఇలా చేయడం సరికాదన్నారు. ఇది మన ఊరు, మన ప్రాంతం పరిశుభ్రత పై మనకు బాధ్యత ఉండాలి అలానే ప్రజలు, చిరు వ్యాపారులు కూడా తమ వంతు సహకారం అందించాల్సింది పోయి ఇలా రోడ్డుపై ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేయడం మంచిది కాదని, మీకోసం ప్రత్యేకంగా వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిని వినియోగించుకోవాలని సూచించారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న సండ్ర

**పలు కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపిన : ఎమ్మెల్యే సండ్ర**

(కల్లూరు/సత్తుపల్లి-విజయం న్యూస్)

సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు మండలంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శుక్రవారం ముమ్మరంగా పర్యటించారు. మండల ంలోని బత్తులపల్లి గ్రామంలో ఇటీవల వివాహం జరిగిన నూతన వధూవరులు కోర్రా వెంకటేశ్వర రావు-మమతలను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆశీర్వదించి శుభాకంక్షలు తెలియ జేశారు. కప్పలబంధం గ్రామంలో... తెళ్ళూరి వేంకటేశ్వర రావు(డి.జె)-పల్లవిల వివాహ వేడుక జరుగగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. కల్లూరు అంబేద్కర్ నగర్ కు చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీపీఆర్వో శీలం శ్రీనివాసరావు తల్లి శీలం సరస్వతి(71) ఇటీవల గుండెపోటు తో మృతి చెందగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వారి నివాస గృహానికి వెళ్లి చిత్ర పటానికి నివాళులు అర్పించి, తీవ్ర సంతాపం, వారి కుటుంబ సభ్యులు డీపీఆర్వో శ్రీనివాసరావు, వెంకటేశ్వర



రావు, తదితరులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బత్తులపల్లిలో వీఆర్ఏ ఎక్కిరాల వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ శ్రావణి లు ఇటీవల మృతి చెందగా ఎమ్మెల్యే సండ్ర వారి వారి నివాస గృహాలకు వెళ్లి చిత్ర పటాలకు నివాళులు అర్పించి, సంతాపం, సానుభూతి తెలిపారు. కప్పలభందంలో మోదుగు భద్రాచలం, మోదుగు వెంకటేశ్వర్లు (వెంకులు), దాసరి కన్నమ్మలు ఇటీవల మృతి చెందగా వారి వారి నివాస గృహాలకు వెళ్లి చిత్ర పటాలకు నివాళులు అర్పించి, సంతాపం, సానుభూతి తెలిపారు. దాసరి నాగులు అనారోగ్యంతో ఉండగా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవల్లి రఘు, జెడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, డీసీసీబీ డైరెక్టర్ బోబోలు లక్ష్మణ రావు,మాజీ.జెడ్పీటీసీ మేకల కృష్ణ, మండల యూత్ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రెటరీ కొరకొప్పు ప్రసాద్,.మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉబ్బన వెంకటరత్నం, నీలాద్రి డైరెక్టర్ భానోత్ బాలు, నాయకులు కిరణ్ , సర్పంచ్లు సత్యనారాయణ రెడ్డి, నందిగాం ప్రసాద్, ఎంపీటీసీ కొర్రా రుక్మిణీ నరసింహారావు, మాజీ సర్పంచ్ కృష్ణా రెడ్డి,.వైస్ సర్పంచ్ మందపాటి మాధవరెడ్డి, మండల రైతు సంఘం అధ్యక్షుడు కర్నాటి జయబాబు రెడ్డి, కర్నాటి సాంబ శివారెడ్డి,.యరమల చెన్నారెడ్డి, మంచాల బొడ్డియ్య, బొగ్గుల రామిరెడ్డి, తెళ్లురి శ్రీనివాసరావు, ఐలూరి నాగిరెడ్డి, మంచాల కృష్ణ, జి. మల్లికార్జున్ రెడ్డి, వెంకట రెడ్డి, మంచాల. వెంకట్, ఎక్కిరాల.సుధాకర్, బొల్లె పోగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జి.హర గోపాల్‌పై రాజద్రోహం, దేశ ద్రోహం కేసులు పెట్టటం దుర్మార్గం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**ఖమ్మం, జూన్ 16 (విజయం న్యూస్):**

విద్యా వేత్తలు ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ పద్మజాషాతో పాటు ప్రముఖ కళాకారులు, సామాజిక కార్యకర్తలపై రాష్ట్ర ప్రభుత్వం చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం "ఉపా" కింద కేసు నమోదు చేయటం తీవ్ర విస్మయం కలుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జి.హరగోపాల్‌పైన రాజద్రోహం, దేశద్రోహం లాంటి కేసులు నమోదవ్వటం దుర్మార్గమని బాధ్యతారహితంగా కేసులు నమోదు చేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ "ఉపా" చట్టం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉండాల్సింది కాదని రాజద్రోహం, దేశద్రోహం లాంటి కేసులు పెట్టొద్దని సుప్రీం కోర్టు స్పష్టం చేసిందని గుర్తు చేశారు. ఉపా చట్టాన్ని తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. హరగోపాల్ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ అనేక పత్రికలకు వ్యాసాలు రాస్తూ రచనలు కొనసాగించారని, అలాంటి పుస్తకాల్లో ఆయన పేరు వున్నదని పోలీసులు చెబుతూ కేసు నమోదు చేయటం దుర్మార్గం అన్నారు. తెలంగాణలో అన్ని అంశాలపై అవగాహన వుండి రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమం, ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి హరగోపాల్ అని పేర్కొన్నారు. తెలంగాణ సమకాలీన సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటాలు చేసి ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేశారన్నారు. అలాంటి హరగోపాల్‌పైన ఉపా కేసు పెట్టి వేధించటం పాలకుల దుశ్చర్యకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజాస్వామికవాది అయిన ప్రొఫెసర్ హరగోపాల్‌పై పోలీసులు కేసు పెట్టటం అన్యాయమని, ఆయనతోపాటు ప్రొఫెసర్ పద్మజాషా తదితరులపై కారణం లేకుండా కేసులు పెట్టటం సమంజసం కాదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని తక్షణమే వారిపై పోలీసు నమోదు చేసిన



కేసును ఉపసంహరించుకోనేందుకు చర్యలు తీసుకోవటం తెలంగాణ ప్రయోజనాలకు ఉపయోగదాయకంగా వుంటుందని నున్నా సూచించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరుస్తూ తెస్తున్న ఇలాంటి దుర్మార్గమైన చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తూ కేంద్రంలోని బిజెపికి సహకరించే వైఖరి కనిపిస్తుందని, వెంటనే పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని నున్నా ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# తల్లాడలో సర్వసభ్య సమావేశం

**అధ్యక్షత వహించిన ఎంపీపీ దొడ్డ**

**తల్లాడ జూన్ 16 (విజయం న్యూస్)**



ఖమ్మం జిల్లా తల్లాడ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చలు జరిపి గతంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు వాటి యొక్క పురోగతిని, జరుగుతున్న పనులను వాటి యొక్క ఆవశ్యకతపై సమావేశాన్ని సజావుగా జరిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రారెడ్డి, ఎంఈఓ దామోదర్ ప్రసాద్ ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీరాజ్, ఇరిగేషన్, హెల్త్ డిపార్ట్మెంట్, ఐసిడిఎస్ ఎలక్ట్రికల్, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ, ఎంజిఎన్ఆర్ఇజిఎస్, ఎక్సైజ్ ఆర్టీసీ, ఐకెపి తదితర శాఖల అధికారులు, సబార్డినేట్స్ పాల్గొన్నారు.

# ఖమ్మం నగరం రాష్ట్రానికే ఆదర్శం



**మొదటి పేజీ తరువాయి..**

**రూ.1.80 కోట్లతో నిర్మించిన 10 లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంక్, 23వ డివిజన్ ఆఫీస్ రోడ్ లో రూ.1.65 కోట్లతో నిర్మించిన 9లక్షల సామర్థ్యం గల ట్యాంక్, 32వ డివిజన్ గుట్టల బజార్ లో రూ.3.48 కోట్లతో నిర్మించిన 23 లక్షల లీటర్ల సామర్థ్యం గల(బహుబలి) ట్యాంక్, 53వ డివిజన్ ఎన్ఎస్పీ క్యాంపులోని రూ.1.80 కోట్లతో నిర్మించిన 10లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంక్, 43వ డివిజన్ జడ్పీ సెంటర్ లో రూ.1.50కోట్లతో నిర్మించిన 8లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంక్ లను మంత్రి పువ్వాడ ప్రారంభించారు.** ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గడిచిన ఎనిమిదేళ్లలో రాష్ట్రప్రభుత్వం ఖమ్మం అభివృద్ధికి కోట్లాది రూపాయలు విడుదల చేసిందన్నారు. 75 ఏళ్లలో జరగని అభివృద్ధి కేవలం ఏడేళ్లలోనే సాధ్యమైందన్నారు. ఖమ్మం ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాడు ఖమ్మం నగరం అత్యంత దారుణమైన దుస్థితిలో సరైన రోడ్లు లేక, త్రాగునీరు రాక.. ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు, ఇరుకైన దారులు, రోడ్ల మీద చెత్త చెదారంతో దుర్గంధభరితంగా ఉండేదన్నారు. ముఖ్యంగా ఖమ్మం త్రీ టౌన్ లో త్రాగునీటికి తీవ్ర ఎద్దడి ఉండేదని దానిని నేడు శాశ్వతంగా పరిష్కరించగలిగామని గుట్టల బజార్ లో రూ.3.48 కోట్లతో నిర్మించిన 23 లక్షల లీటర్ల సామర్థ్యం గల బహుబలి ట్యాంక్ తో మొత్తం గృహాలను నల్లా కనెక్షన్లు ఇచ్చి త్రాగునీరు అందిస్తున్నామని అన్నారు. సొంత ఇంటిని శుభ్రం చేసుకున్న మాదిరిగా ఒక్కొక్కటిగా సమస్యలను అధిగమిస్తు, అభివృద్ధి చేసుకుంటూ నేడు ఖమ్మం రాష్ట్రానికే ఆదర్శంగా నిలువటం గర్వంగా ఉందన్నారు. నేడు రాష్ట్రంలో ఖమ్మం ఒక రోల్ మోడల్ గా నిలిపామని పేర్కొన్నారు.ఖమ్మం అభివృద్ధిలో భాగస్వాములు అయి తనవంతు కర్తవ్యంగా ఖమ్మంను టైర్ సిటీస్ వరుసలో నిలుపలని దృఢంగా సంకల్పించుకున్నానని అది నేడు ఆచరణలో చేసి చూపించగలిగామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో, పురపాలక మంత్రి కేటీఆర్ గారి సహకారంతో నేడు ఖమ్మం రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్లకు ఆదర్శంగా నిలువడం మనకు గర్వకారమన్నారు. ఖమ్మం నగరంలో ఒకప్పుడు వాటర్ ట్యాంకులు గల గల అంటూ తిరుగుతానే ఉండేవి.. ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ఖమ్మం నగరం చిన్న చిన్న రోడ్లతో ట్రాఫిక్ సమస్యలతో ఉండేది.. ఇపుడు ఎక్కడ అయిన ఏ రోడ్లు చూసినా విశాలంగా ఉన్నాయి. రోడ్లు విస్తరించాం, ఖమ్మంలో సరైన స్మశాన వాటిక ఒక్కటి కూడా ఉండేది కాదు. కానీ ఇప్పుడు బల్లెపల్లి, కాల్వఒడ్డు వైకుంఠధామంల ముందు ప్రజలు సెల్ఫీలు తీసుకుంటున్నారని గుర్తు చేశారు. ఖమ్మం ప్రజలకు, చిన్న పిల్లలకు ఆహ్లాదం కోసం ప్రతి డివిజన్లలో పార్కులు, అందులో ఓపెన్ జిమ్‌లు, పబ్లిక్ టాయిలెట్స్, తాగునీరు ఇలా అనేక వసతులు అందుబాటులోకి తీసుకొచ్చామని, తెలంగాణ ప్రభుత్వం ఖమ్మం ప్రజా అవసరాల కోసం, అభివృద్ధి కోసం దాదాపు 2వేల కోట్ల రూపాయల నిధులు ఇచ్చిందన్నారు. నగరంలో అన్ని ప్రాంతాల్లో పార్కులు, ఓపెన్ జిమ్, పబ్లిక్ టాయిలెట్స్, వెజ్ అండ్ నాన్-వెజ్ మార్కెట్ లు, అన్ని ప్రాంతాలలో రైతు బజార్ లు, వాక్ వే లు, సెంట్రల్ లైటింగ్ లు, వైకుంఠదామాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, ఫుట్ పాత్ లు, మిషన్ భగీరథ ద్వారా త్రాగు నీరుకొసం నూతన ఓవర్ హెడ్ టాంక్ లు, అన్ని జంక్షన్ లలో కూడళ్లు, ఇలా అనేక అభివృద్ధి పనులు చేసుకుని ప్రజలకు మెరుగైన వసతులు, సౌకర్యాలు అందిస్తున్నామని అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో ఎక్కడైనా చిన్న సమస్యలు తలెత్తినా తక్షణమే స్పందించి పరిష్కరించుకుంటున్నమని వివరించారు. అనంతరం అవతరణ ఉత్సవాల వేడుకల్లో భాగంగా ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్ మైదానం నుండి నూతన మున్సిపల్ కార్యాలయం వరకు మున్సిపల్ సిబ్బంది చే భారీ సంఖ్యలో చేపట్టిన వాహనాలతో ర్యాలీ ప్రదర్శనను మంత్రి పువ్వాడ జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వీ.పీ. గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్ లు కర్నాటి కృష్ణ, బిక్కసాని ప్రశాంత లక్ష్మి, బీజే క్లెమెంట్, మక్బూల్, దొన్వాన్ సరస్వతి, పగడాల శ్రీవిద్య, సుడా చైర్మన్ విజయ్, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, డీ రంగారావు, నాయకులు ఉన్నారు.




# కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో అబ్బురపర్చే అభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి..**

శుక్రవారం పండుగ వాతావర ణంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత అధ్యక్షతన మధిరలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జరిగిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడారు. కేసీఆర్ విప్లవాత్మకమైన సరికొత్త ఆలోచనలు , సంస్కరణల ఫలితంగానే దేశంలోనే నెంబర్ వన్ అభివృద్ధి జరుగిందని అన్నారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు అనూహ్య ప్రగతిలో దూసుకుపోతు న్నాయని అన్నారు.వైకుంఠ దామాల నిర్మాణం ఒక చరిత్ర అన్నారు. తాగు, సాగునీటికి ఇబ్బంది లేకుండా చేశారని అన్నారు.ప్రపంచమే అబ్బురపడే విధంగా హైదరాబాద్ నగరాన్ని కేసీఆర్ అభివృద్ధి చేశారని అన్నారు. రాబోయే కాలంలో కేసీఆర్ కు మరింత అండగా ఉండి,మంచి మెజార్టీతో గెలిపించుకొని , మరింత అభివృద్ధికి అవకాశం కల్పించాలని కోరారు. జిల్లాలోని 10 సీట్లను గెల్చుకొని కేసీఆర్‌కు బహుమతిగా ఇద్దామని నామ అన్నారు.ఈ సందర్భంగా వేదికపై మున్సిపల్ కార్మికులను సన్మానించారు. అంతకు ముందు నామ మీటింగ్ హాలు వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బతుకమ్మలతో స్వాగతం పలికారు.మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు , జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, జిల్లా అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, పార్టీ నాయకులు వెంకట రెడ్డి, బొమ్మెర రామ్మూర్తి,



మొండితోక జయాకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, చావా రామకృష్ణ, కనుమూరి వెంకటేశ్వరరావు, రావూరి శ్రీనివాసరావు, చావా వేణు, దిశ వెంకటేశ్వర్లు, అప్పారావు, మల్లాది వాసు, మున్సిపల్ కౌన్సిలర్లు, కమిషనర్ రమాదేవి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.